సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఎల్‌డిసి సాంకేతికతో ప్రపంచంలో మొదటి ఎయిర్ కూలర్ విడుదల చేసిన సింఫనీ

విజయవాడ

ఎవాపరేటివ్ ఎయిర్ కూలర్లలో గ్లోబల్ లీడర్ అయిన సింఫనీ లిమిటెడ్ తాజాగా బీఎల్డీసీ టెక్నాలజీ ద్వారా నడిచే అత్యంత శక్తివంతమైన ఎయిర్ కూలర్ల శ్రేణిని ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రారంభించింది. ఇతర కూలర్లతో పోలిస్తే ఇవి 60 శాతం తక్కువ విద్యుత్తును వినియోగిస్తాయి. ఫలితంగా సంవత్సరానికి రూ.2000 వరకు కరెంటు బిల్లు ఆదా అవుతుంది. 80 లీటర్లు, 55 లీటర్లు, 30 లీటర్ల వాటర్ ట్యాంక్ సామర్థ్యంతో బీఎల్డీసీ శ్రేణిలో 3 మోడళ్లను కంపెనీ విడుదల చేసింది. 7 స్పీడ్ ఆప్షన్లు, 8 గంటల వరకు నైట్ స్లీప్ మోడ్, టచ్ స్క్రీన్ కంట్రోల్ ప్యానెల్, వాటర్ ట్యాంక్ ఖాళీ అయితే అలారం లాంటి అదనపు ఫీచర్లు కూడా ఇందులో ఉన్నాయని సింఫనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అచల్ బకేరీ తెలిపారు.

